


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 17 నవంబర్ 2025
పేజీలు - 08




కలసపాడు మండలంలో కొండలు మాయమవుతున్నాయి. కబ్జాదారులు కొండలు.. గుట్టలు చదును చేసి దర్జాగా ఆక్రమించేస్తున్నారు. వందల ఎకరాలు అక్రమణకు గురవుతున్నా అధికారులు ఆటువైపు కన్నెత్తి చూడటం లేదు. అటవీ భూములను కబ్జాకు గురికాకుండా పరిరక్షిస్తామని ఒక వైపు అటవీ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గట్టిగా చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కబ్జాదారులకు వరంగా మారింది. మండల పరిధిలోని మామిళ్ళపల్లె గ్రామ సమీపంలో 50 ఎకరాల అటవీ భూమి ఆక్రమణకు రంగం సిద్ధమైంది. కొద్ది రోజులుగా కొండను గుల్ల చేసి చదును చేస్తున్నారు.

## కలసపాడు మండలం శంఖవరం పొలంలో అటవీ భూమి కబ్జా

## 50 ఎకరాలకు పైగా చదును

## కొండలు.. గుట్టలు.. యదేశ్చగా అమ్మకాలు..

## పట్టించుకోని అటవీ, రెవెన్యూ అధికారులు

## పెద్ద ఎత్తున ముడుపులే కారణం?

**కలసపాడు - మేజర్‌న్యూస్:**
కలసపాడు మండలం మామిళ్లపల్లె గ్రామ సమీపంలోని కొండ పోరంబోకు భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. యంత్రాల సాయంతో కొండను చదును చేసి సుమారు 50 ఎకరాలకు పైగా ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గత వారం రోజులుగా భారీ యంత్రాలు పెట్టి కొండను పిండి చేస్తున్న సంబంధిత రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు పట్టినట్లు వ్యవహరించడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు మండిపడుతున్నారు. శంఖవరం రెవెన్యూ పరిధిలో ముగ్గురాళ్ల గనులు ఉండడంతో భూములకు విలువ పెరిగిపోయింది. దీంతో కొండలను సైతం లెక్కచేయకుండా కబ్జాదారులు చదును చేస్తున్నారు. సర్వేనంబర్ 2707 సర్వే నంబర్‌లో సుమారు 285.5600 ఎకరాలలో గుట్టగా అటవీ భూమి ఉంది. ఆమేరకు ప్రభుత్వ రికార్డుల్లో కూడా అడవి భూమిగా నమోదు ఉంది. అటవీ భూమి అయినప్పటికీ లెక్కచేయకుండా కబ్జాదారులు భారీ యంత్రాలతో చదును చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు, సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే 50 ఎకరాల మేర ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. ఈ భూమిని కొందరు అక్రమంగా సబ్ డివిజన్

మిగతా 2పేజీలో

కమనీయం...భద్రావతి దేవి సమేత
## భావనాఋషి స్వామి కళ్యాణం
పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు
అలరించిన స్వామి వారి గ్రామోత్సవం
2లో



ఈ రోడ్డుకు..
## మోక్షమెప్పుడు సారూ..?
వార్త 6వ పేజీలో



## డ్రోన్ కెమెరాల నిఘా
అసాంఘిక కార్యకలాపాలపై జల్లెడ పడుతున్న పోలీసులు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది, స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కడప నగరం వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ ..మిగతా 2పేజీలో

అప్పుల బాధతో..
## రైతు ఆత్మహత్య



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అప్పుల బాధతో రైతు మామిళ్ళ సుబ్బారాయుడు ఆత్మహత్య చేసుకున్నట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే పూర్ మండలం ఇడమడక గ్రామానికి చెందిన మామిళ్ల సుబ్బరాయుడు(67) తండ్రి బాల నరసింహులు వ్యవసాయం చేస్తూ జీవనము సాగిస్తున్నారు. ఇతను సాగిస్తున్నారు. 10 ఎకరాలలో కొంత సొంత వ్యసాయ భుమి మరియు కొంత కౌలుకు భూమి తీసుకొని వ్యసాయం లో రాబడి రాక సుమారు ..మిగతా 2పేజీలో

ప్రజల సమస్యల పట్ల
## బాధ్యతగా పనిచేయండి
ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పట్ల శ్రద్ధ వహించి బాధ్యతగా పనిచేయాలని మండల స్థాయి అధికారులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి పలు సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు అనంతరం ఎమ్మెల్యే ..మిగతా 2పేజీలో

కడప ఆర్టీసి బస్టాండ్‌లో
## విస్తృత తనిఖీలు



...వార్త 8వ పేజీలో

రాయలసీమ జోన్ పరిధిలో
## సిఐలు బదిలీలు
...వార్త 2వ పేజీలో

# డ్రోన్ కెమెరాల నిఘా

(మొదటి పేజీ తరువాయి)


పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు.. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, పాత బస్సు స్టాండ్, నబీకోట, తారక రామ నగర్, పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డి.ఎస్.పి తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

10 లక్షల రూఎయలు బాకీలు అయ్యాయి. పంటల కోసం తెచ్చిన చోట అప్పులు తీర్చలేక ఈనెల 4వ తారీఖు 5 సాయంత్రం తన ఇంటిలో గడ్డికి కొట్టు మందు త్రాగినాడు. వెంటనే అతని బంధువులు కర్నూలు జనరల్ ఆసుపత్రి తీసుకెళ్లారు. కర్నూలులో చికిత్స పొందుతూ15వతేదీ రాత్రి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కమనీయం..భద్రావతి దేవి సమేత భావనాఋషి స్వామి కళ్యాణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్మశాలీయుల కుల దైవమైన శ్రీ భావనా ఋషి స్వామి వారికి కార్తీక మాస చివరి శని, ఆదివారాల్లో విశేషంగా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కమనీయంగా భావనారాయణ స్వామి భద్రావతి దేవి కళ్యాణం నిర్వహించారు. పట్టణంలోని రామేశ్వరం, శ్రీరామనగర్ ప్రాంతాల్లో వున్న స్వామి వారి ఆలయాలలో ముందుగా ఉదయం ఆలయ మూలవిరాట్టులను పట్టు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక పుష్పాలంకరణ, పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఎదురుకోళ్ల మహోత్సవంతో కళ్యాణోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు ఈ కళ్యాణం తిలకించారు. కళ్యాణం అనంతరం ఇరు ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నప్రసాద సేవ నిర్వహించారు.

**అలరించిన భద్రావతి దేవి భావనారాయణ స్వామి గ్రామోత్సవం**

కాగా రాత్రి శ్రీరామనగర్ ఆలయం పరిసర ప్రాంతాలైన శ్రీరామనగర్, హనుమాన్ నగర్, మహేంద్ర నగర్, గీతాశ్రమం వీధి తదితర ప్రాంతాల్లో, అదేవిధంగా రామేశ్వరం ఆలయం పరిధిలోని రామేశ్వరం పురవీధులలో మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య స్వామి వారి గ్రామోత్సవం సాగింది. భక్తులు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి తమను చల్లగా కాపాడాలని వేడుకున్నారు.

## ప్రజల సమస్యల పట్ల బాధ్యతగా పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ నియోజవకవర్గం నందలి రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇండ్ల కొరకు, తదితర అంశాలపై ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను పరిశీలించి, సంబంధించిన శాఖ అధికారికి అందజేసి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి చిన్నపాటి సమస్యలను కూడా పంచాయతీ కార్యదర్శి, సంబంధించిన సిబ్బంది నిర్లక్ష్య ధోరణి అవలంబించినట్లు తెలియడంతో అధికారులను మందలించడం జరిగింది. విద్యుత్ వీధి దీపాలు, పారిశుద్ధ్యము, నీటి వసతి, తదితర సమస్యల పరిష్కరించడంతో ఎందుకు నిర్లక్ష్యం వహించారని సంబంధించిన కార్యదర్శులు, విద్యుత్ సిబ్బందిని ప్రశ్నించారు. స్మశాన స్థలాల ఆక్రమణ గురించి సర్వే చేయించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సిబ్బంది కూడా రైతులను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని. ముఖ్యంగా విద్యుత్ లైన్ మెన్లు రైతులకు అందించే విద్యుత్ విషయంలో చాలా శ్రద్ధ వహించాలన్నారు.

# కొండలు పిండి!

(మొదటి పేజీ తరువాయి)

చేసి ఆన్లైన్లో నమోదు చేసుకున్నట్లు సమాచారం. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కుటుంబానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలంటే ఎన్నో చట్టాలు రూల్స్ చెబుతూ ఉంటారు. అయితే కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను కళ్ళముందే కబ్జాదారులు దోచుకుంటూ ఉంటే రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే రెవెన్యూ అధికారులకు లక్షల్లో ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ యంత్రాలతో చదును చేసి ఈ భూమిని విక్రయాలు చేసేందుకు సిద్ధం చేశారు. ఆక్రమణ దారులు ఇప్పటికే అమ్మకానికి సిద్ధం చేసి కొనుగోలు దారులతో మంతనాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పేద రైతులు ఒక పొలంలో నీటి కోసం బోర్లు వేయాలంటే అనుమతులు ఉండాలని రెవెన్యూ అధికారులు చెబుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో కొండ అడవి భూమి అయినప్పటికీ ధైర్యంగా కబ్జాదారులు భారీ యంత్రాలతో చదును చేస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది.. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి వెంటనే కబ్జాదారులపై వారికి వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. ఈ విషయంపై సంబంధిత జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు



తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

**డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తారా?..**

రాష్ట్రంలో ఎక్కడా అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామని అటవీ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గట్టిగా చెబుతున్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో పర్యటించిన పవన్ వైసీపీ నేతల అటవీ భూముల ఆక్రమణను నేరుగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కడప జిల్లాలోని బద్వేల్ నియోజక వర్గంలోని పలు మండలాల్లో కూడా అటవీ భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. తాజాగా కలసపాడు మండలం శంఖవరం రెవెన్యూ పరిధిలో 50 ఎకరాలు ఆక్రమణకు సిద్ధమైంది. దీనిపై పవన్ చర్యలు తీసుకోవాలని పలువురు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రాయలసీమ జోన్ పరిధిలో సిఐలు బదిలీలు

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** రాయలసీమ జోన్ పరిధిలో పలువురు సీఐలకు స్థాన చలనం కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డిఐజి కోయప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జోన్ పరిధిలో 15 మంది సిఐలను బదిలీ చేశారు. కడప జిల్లా పరిధిలో కడప ట్రాఫిక్ సిఐగా ఉన్న జావిద్‌ను సైబర్ క్రైమ్, సోషల్ మీడియా సిఐగా, చంద్రశేఖర్ ను సైబర్ క్రైమ్ నుండి అన్నమయ్య జిల్లా ఎస్‌టిఎఫ్‌కు, ఒంటిమిట్ట సిఐగా ఉన్న బాబు ను అన్నమయ్య జిల్లాకు, పోరుమామిళ్ల సిఐ గా ఉన్న శ్రీనివాసులను రైల్వే కోడూరు సిఐగా, బదిలీ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పనిచేస్తున్న సత్యనారాయణను అనంతపురం విఆర్‌కు, తిరుపతి జిల్లా శ్రీ సిటీలో పని చేస్తున్న రవి నాయక్‌ను మదనపల్లె రూరల్ సీఐగా, చిత్తూరు జిల్లా డిసిఆర్బిలో ఉన్న చంద్రశేఖర్‌ను రైల్వే కోడూరు సర్కిల్‌కు, హేమసుందర్‌రావును రైల్వేకోడూరు నుంచి పోరుమామిళ్ల సర్కిల్ కు, రైల్వే కోడూరు సర్కిల్లో పని చేస్తున్న వెంకటేశ్వర్లను అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు, అనంతపురం జిల్లా గుంతకల్ టూ టౌన్ సిఐగా పనిచేస్తున్న ఏపీ మస్తాన్ ను రాజంపేట రూరల్‌కు, రాజంపేట రూరల్ పనిచేస్తున్న బివి రమణను అనంతపురం రేంజ్ ఆఫీస్ విఆర్‌కు, చిత్తూర్ విఆర్‌లో ఉన్న నరసింహరాజును ఒంటిమిట్ట సర్కిల్ కు, అన్నమయ్య జిల్లా ఎస్టీఎఫ్‌లో పనిచేస్తున్న రామచంద్రను కలికిరి అప్గ్రేడ్ పోలీ స్ స్టేషన్‌కు, అన్నమయ్య జిల్లా ఎస్టిఎఫ్‌లో పనిచేస్తున్న సురేష్ రెడ్డిని కడప ట్రాఫిక్ సిఐగా, అన్నమయ్య జిల్లా విఆర్ లో ఉన్న మోహన్ కుమార్ ను అన్న మయ్య జిల్లా ఎస్‌టిఎఫ్ సిఐగా బదిలీ చేస్తూ ఆదివారం డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

## నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో గాని ప్రైవేట్ వాహనములలో కానీ గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైదుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి హెచ్చరించారు. అందులో భాగంగా ఆదివారం వేకువ జామున మైదుకూరు పట్టణంలోని రాయల్ కూడలి వద్ద విశాఖపట్నం విజయవాడ నుంచి వచ్చే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. అనంతరము ఇన్స్పెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, నిషేధిత మత్తు పదార్థాలు రవాణాను అరికట్టడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఎవరైనా గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# కమలాపురంలో కనుల పండువగ బ్రాహ్మణ వనభోజనం

## వనభోజనానికి జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన బ్రాహ్మణులు

**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం పట్టణ సమీపంలోని తిరుకొండాలమ్మ ఆలయం వద్ద మామిడి వనంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి బ్రాహ్మణులు విరివిగా తరలివచ్చారు. ఉదయం 11 గంటలకు బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమం కమలాపురం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నెమలి వెంకటరమణరావు దంపతుల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. కడప పట్టణంకు చెందిన అమరేశ్వరుడి బృందం ఆధ్వర్యంలో బ్రాహ్మణ మహిళ, పురుష బృందాలు లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామ పఠనం కీర్తనలు ఆలపించారు. ఈశ్వరుడికి ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక మాస వన భోజనం చుట్టూ ప్రకృతి రమణీయమైన పచ్చటి వనాల మధ్యలో నిర్వహించడం, వనాల మధ్యలో భోజనం చేయడం ఎంతో సంతోషం ఆనందంగా భావించిన బ్రాహ్మణ కుటుంబాల వారు చాలా సంతోషంగా, ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరి బాగోగులు మరొకరు తెలుసుకుంటూ ఆప్యాయతతో పలకరించుకుంటూ కరచాలనలు చేసుకుంటూ అక్కడ ఉన్న ఐదారు గంటలసేపు తమకు ఉన్న అన్ని సమస్యలను మరిచిపోయి ఆప్యాయత అనుబంధాల మధ్య వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉసరిక చెట్టుకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

**బ్రాహ్మణులు సంఘటితం కావాలి: కార్తీక మాస వనభోజనంలో సత్య సాయినాథ్ శర్మ పిలుపు**

బ్రాహ్మణులు సంఘటితంగా సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ బ్రాహ్మణ సమాజానికి పిలుపునిచ్చారు. కమలాపురం మండలం కమలాపురం సమీపంలోని తిరుకొండాలమ్మ ఆలయం వద్ద ఉన్న మామిడి వనంలో కడప జిల్లాలోని బ్రాహ్మణులకు కమలాపురం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బ్రాహ్మణ సీనియర్ నేత నెమలి వెంకటరమణరావు అప్పాజీ ఏర్పాటుచేసిన బ్రాహ్మణ వనబోజన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణులు ధైర్యంగా అడుగు ముందుకు వేయాలని సమస్య వచ్చినప్పుడు సమర్థవంతంగా ధైర్యంగా ఎదుర్కొనాలన్నారు. ఎంతో ప్రకృతి



రమణీయమైన తిరుకొండాలమ్మ వెలిసిన ప్రాంతంలో బ్రాహ్మణ వన బోజన సమారాధన నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. తన సొంత ఖర్చులతో అప్పాజీ గారు ఇంత భారీ సంఖ్యలో బ్రాహ్మణులకు వన భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విశేషం అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కమలాపురం ప్రాంతంలో గురుబ్రహ్మగా పేరొందిన పైడికాల్వ హరిస్వామి మాట్లాడుతూ బ్రాహ్మణులు దైవ స్వరూపులన్నారు. లలితా, విష్ణు నామ సంకీర్తనలతో కార్తీకమాసం లో వనభోజ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభం చేకూరుతుందన్నారు. కడప సమైక్య బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు గోపీనాథ్ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులందరూ ఐక్యమత్యంగా ఉండాలన్నారు. కార్తీక వనభోజనాలు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం మంచి సంస్కృతి సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇటుకలపాటి జనార్ధన రావు, డాక్టర్ మోహన్ రావు, కడప బ్రాహ్మణ సంఘం నేతలు శశి, అజయ్ శర్మ, కిషోర్, మహిళా నేతలు లక్ష్మిదేవి, రాగమంజరి,అప్పాజీ ప్రవీణ్ అగుడూరు రాజశేఖర్, శివ, భార్గవయ్య, మాజీ పాత్రికేయుడు నాగసేన వల్లూరు సుబ్బరామశర్మ ,సత్య నారాయణ,మల్లికార్జున పవన్ బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ జిల్లా మేనేజర్ జ్యోత్స్న భారీ సంఖ్యలో బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## తొగటవీర క్షత్రియ భవన్ ఏర్పాటుకు కృషి

### ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి



**కడపరూరల్, మేజర్‌న్యూస్ :** కడప నియోజకవర్గంలో తొగటవీర క్షత్రియ భవన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తానని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి హామీ ఇచ్చారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సం ఘం సంఘం కడప నగర శాఖ ఆధ్వర్యంలో కనుమలోపల్లిలోని 108 శివ లింగాల మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీకమాస వన భోజన కార్యక్ర మం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడు తూ కడప నియోజకవర్గంలో చేనేత భవన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తానని, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలి పారు. కడప నియోజకవర్గం నుంచి తొగట వీర క్షత్రియ కార్పొరేషన్‌లో కొం దరికి భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. చిన్నప్పటి నుంచి తనకు చేనేత వస్త్రాలు అంటే చాలా అభిమానం అని చేనేత వస్త్రాలు ధరిస్తూ ప్రోత్సహిస్తున్నానని ప్ర తి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేతలను ఆదరించాలని పేర్కొన్నారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధా కర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు మాట్లాడుతూ గత 14 సంవత్స రాలుగా సంఘం తరఫున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్క రించారు. మహిళలకు పిల్లలకు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయ కులు ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, టేకూరు సుదర్శన్, పల్లా మురళీ కృష్ణయ్య, చౌడం సూరిబాబు, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, ఉప్పు శంకర్, సంగీనాథం ఆంజ నేయులు, గోవిం దు నాగరాజు, పల్లా బాలచౌడన్న, సుంకర రామచంద్రుడు, సిఆర్ఐ సునీల్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో నేడు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నేడు అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పత్తి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కార్తీకమాస శుద్ధ త్రయోదశి సం దర్భంగా నేడు అయ్యప్పస్వామి ఆలయంలో విళక్కి పూజ ఘనంగా నిర్వహిం చనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 5 గంటలకు మూలవిరట్లకు పంచామృతాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవనున్నాయి. తరువాత 7.15కు గణపతి పూజ, స్వస్తివాచనం, ప్రధాన కలశ స్థాపన, 8.30కు ఉత్స వమూర్తుల అభిషేకం జరుగుతుంది. ఉదయం 10 గంటలకు గణపతి, సుబ్ర హ్మణ్య, నవగ్రహ, లక్ష్మీనారాయణ, రుద్రస్వాహకార హరిహరపుత్ర అయ్యప్ప స్వామి హోమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు మహాపూ ర్ణాహుతి, తీర్థప్రసాదాలు, 12 గంటలకు అన్నదానం ఉంటాయన్నారు. మధ్యాహ్నం 1 గంటలకు ప్రధాన కలశ లక్కీ డ్రా, 1.30కు అయ్యప్పస్వామి లడ్డు వేలంపాట జరగనుంది. సాయంత్రం 3 గంటల నుంచి గ్రామోత్సవం, చెక్కభజన, కోలాటం, బాణసంచా ప్రదర్శనలు భక్తులకు ఆకర్షణగా నిలవను న్నాయి. దీపోత్సవంలో పాల్గొనే మహిళా భక్తులు మధ్యాహ్నం1గంటకు దేవస్థా నానికి చేరాలని కమిటీ సూచించింది. అవసరమైన సామాగ్రి దేవస్థానం అంది స్తుంది. కన్నెస్వాములు ఉపవాసంతో రేపు ఉదయం 6 గంటలకు ఆలయానికి హాజరవ్వాలని గురుస్వాములు తెలిపారు.


## 18 నుంచి స్వామిత్వ ప్రత్యేక గ్రామసభలు

### ఎంపీడీవో రామనాథరెడ్డి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** స్వామిత్వ ద్వారా గ్రామాల్లో ప్రజల ఇల్లు స్థలాలు సంబంధించి ప్రాపర్టీకార్డులను జారీ చేసేందుకు ప్రత్యేక గ్రామసభలను ఈనెల 18 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు ఈనెల 18న మంగళవారం సాయంత్రం పొట్టిపాడు 19న బుధవారం ఉదయం గోపాయ పల్లె 20న గురువారం ఉదయం దద్దనాల మధ్యాహ్నం గాదె గూడూరు 21న శుక్రవారం ఉదయం ఏర్వపాలెం మధ్యాహ్నం తొండలదిన్నె 22న శనివారం ఉదయం కొర్రపాడు మధ్యాహ్నం పగిడాల గ్రామాల్లో ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ గ్రామసభల్లో ఇల్లు స్థలాలఆస్తులకు సంబంధించి ప్రజల నుంచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించడం జరుగుతుందన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారికి, భావనారాయణ స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చౌడేశ్వరి అమ్మవారికి, భావనారాయణ స్వామికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం జ్యోతుల మహోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాల చౌడేశ్వరి దేవస్థానం, వసంతపేట చౌడేశ్వరి దేవస్థానాల నందు అమ్మ వారిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘ వరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం రామేశ్వరం శ్రీ భద్రావతి భావన్నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలోను పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, అమర్ నాథ్ సింగ్, కె.సి, కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, సోమా బాలయ్య, మార్తల గురివి రెడ్డి, మీగడ చంద్ర, నాగేంద్ర, గురు శేఖర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, శ్రీకాంత్, శివ, బాబు, శ్రీనివాసుల రెడ్డి, వద్దిరెడ్డి రామముని రెడ్డి, ఉప్పు మల్లిఖార్జున, ఈఓ జగన్ మోహన్ రెడ్డి, పల్లేటి ప్రభాకర్ రెడ్డి, నందం రామయ్య, పల్లేటి శేఖర్ రెడ్డి, నందం కుమార్, రంగడు, పల్లేటి రాముడు, పగిడాల సుబ్బారెడ్డి, మేరువ మూర్తి, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రా రెడ్డిని కలసిన వైఎస్ఆర్‌టిఏ రాష్ట్ర నూతన కార్యవర్గం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైఎస్ఆర్‌టిఏ నూతన కార్యవర్గం ఎంపి క అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్షిద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి మరియు సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి.వి.రమణారెడ్డి నాయకులు మహమ్మద్ అలీ, సుబ్బారెడ్డిలు కలిసి వివిధ ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్సీతో చర్చించడ మైంది. ముఖ్యంగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు నుంచి సర్వీసులో ఉన్న ఉపాధ్యా యులను మినహాయించాలని,బోధనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేస్తూ డైరెక్ట్‌గా పిఆర్‌సి ఫిట్మెంట్ ప్రకటించాలని. తదితర విషయాలను వారి దృష్టికి తీసుకురాగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండలిలో సహచర సభ్యులతో కలసి పోరాడుతానని తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నిర్ణయం నూతన కార్యవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా నూతన కార్యవర్గమును ఎమ్మెల్సీ సన్మానించి యూనియన్ ను మరింత బలోపేతం చేసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముందుండాలని సూచించడమైనది. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, మల్లికా ర్జున రెడ్డి, ఖాజా మొహిద్దిన్, మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.


## మహిళలపై జరిగే నేరాలపై అవగాహన



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్ర మాన్ని చేపట్టినట్టు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. ముద్దనూరు పట్టణం లోని ఎల్ఎం కాంపౌండ్‌లో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి పలువురు మహిళలకు అవగాహన కల్పించినట్లు సీఐ దస్తగిరి వివరించారు.

## సింగరాయపల్లె మెయిన్ రోడ్డులో ప్రమాద భరితంగా చెట్ల తీగలకు విద్యుత్ వైర్లు

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామపంచాయతీలోని సింగరాయ పల్లె గ్రామ మెయిన్ రోడ్డులో గ్రామం లో విద్యుత్ స్తంభాలకు చెట్లు,పలు రకాల తీగలు అల్లుకొని విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో గ్రామంలోని ప్రజలు గతంలో విద్యుత్తు చీకట్లో అవస్థలు పడుతున్నారని అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా ఏ ఒక్కరు పట్టించు కోలేదు. సంబంధిత అధికారులు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సింగరాయ పల్లె మెయిన్ రోడ్డు లో స్తంభాల చుట్టూ పెన వేసుకొని ఉన్న చెట్లు తీగలను ముళ్ళ కంచె లాంటి చెట్లు తీగలను వెంటనే శుభ్రం చేయించి గ్రామంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రజల కు విద్యుత్ సౌకర్యంకల్పించాలని గ్రామప్రజలు కోరు తున్నారు. ఇప్పటి కైన సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సింగరా యపల్లె గ్రామ ప్రజలు వాపోతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాల చుట్టూ తీగలకు పెన వేసుకుని ఉన్న చెట్లు ముండ్ల తీగలను ఏపుగా పెరిగిన చెట్లను తొలగించి వెంటనే సింగరాయపల్లె గ్రామంలో ప్రజా సమస్యలను పట్టించుకోని విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు జిల్లా ఉన్నత అధికారులను కోరారు.

## పుష్పగిరి నాగేశ్వర ఆలయంలో 20 శాసనాల నకల్లు


### 13వ శతాబ్దానికి చెందిన తమిళ-గ్రాంధిక లిపి శాసనాలు

### పుష్పగిరి శాసనాలపై పురావస్తు శాఖలోతైన పరిశోధనకు సిద్ధం



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** వల్లూరు మండలంలోని ప్రసిద్ధ దక్షిణ కాశీ, పంచనదీ క్షేత్రం పుష్పగిరిలోని శ్రీ వైద్యనాథ స్వామి ఆలయానికి పడమర వైపున ఉన్న శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో 20 శాసనాల నకల్లను చెన్నై నుంచి వచ్చిన భారత పురావస్తు శాఖ బృందం ఆదివారం తయారు చేసిందని రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు, పుష్పగిరి దేవాలయాల్లో ఉన్న అనేక శాసనాలు కాలక్రమేణా శిథిలమైపోయినప్పటికీ, భారీ వర్షాల కారణంగా కొన్ని శాసనాలు ఇటీవల వెలుగులోకి వచ్చినట్టు చెప్పారు, అక్టోబర్ 20న శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో వెలుగులోకి తెచ్చిన శాసనాల విషయాన్ని పురావస్తు శాఖకు హింసెల్ఫ్ సమాచారం ఇవ్వడంతో, శాఖ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, చెన్నై ఏపీగ్రఫీ కార్యాలయ ఇంచార్జ్ డాక్టర్ ఎం.ఏ. సుబాబుకు దానిని పురమాయించారని తెలిపారు, ఆదేశాల మేరకు చెన్నై ఏపీగ్రఫీ కార్యాలయం నుంచి వచ్చిన నిపుణులు శాసనాలను శుభ్రపరచి నకలీకరించారు, ఇవి 13వ శతాబ్దానికి చెందిన తమిళ, గ్రాంధిక లిపుల్లో ఉన్నట్టుగా గుర్తించారని ఆయన వివరించారు. పుష్పగిరి అప్పట్లో 'త్రిభువన వీర చతుర్వేది మంగళం' ప్రాంతంలో భాగమై ఉందని శాసనాలు తెలియజేస్తున్నాయని తెలిపారు, ఇందులోని త్రిభువన వీర అనే బిరుదు కులోత్తుంగ చోళ కు సంబంధించినదని తెలిపారు, అలాగే ఒక శాసన శకలంలో రాజేంద్రచోళ దేవర, ఆయనను పొత్తాభి చోళ రాజేంద్రుడుగా పేర్కొన్న వివరాలు ఉన్నాయని చెప్పారు, శాసనాల అధిక భాగం ముక్కలుగా, పాడైపోయి ఉండటంతో స్పష్టంగా చదవడం కష్టంగా మారిందని, అందువల్ల ఇవన్నీ చెన్నైకి తరలించి అక్కడినుంచి మైసూరు ఏపీగ్రఫీ కార్యాలయానికి పంపి నిపుణుల పరిశీలనకు ఇవ్వనున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలు బయటపడటానికి కొంత సమయం పడుతుందని రమేష్ చెప్పారు, ఈ కార్యక్రమంలో చెన్నై ఏపీగ్రఫీ కార్యాలయ అసిస్టెంట్ ఏపీగ్రాఫిస్ట్ వీరమణి కందన్, స్టాంపేజ్ మెకానిక్స్ ఏ.ఎ. మణికంఠన్, ఏ. కార్తవరాయన్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయ పితామహులు, ఉద్యమకారులకు ఘన నివాళి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** 58వ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా 3వరోజు ఆదివారం మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ పితామహులు మరియు ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు పొలిమేర ఓబన్న మాట్లాడుతూ గ్రంథాల పితామహులు మరియు ఉద్యమకారుల వలన నేడు దేశవ్యాప్తంగా గ్రంథాలయాలు ఏర్పాటు కావడం జరిగిందని కావున గ్రంథాలయాల వలన కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి తెలియజేసి గ్రంథాలయాలకు వస్తున్న పాఠకులను పెంచే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, చెన్నారెడ్డి, లక్షుమయ్య, రాజా, సుబ్బారెడ్డి, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటల పోటీలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం విద్యార్థుల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. భారతి హైస్కూల్ కరస్పాండెంట్ సునీల్ ఆధ్వర్యంలో పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్ వంటి వినోదాత్మక పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 30 మందికి పైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.నాగాంజలి, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు అరుణ పాల్గొని విజేతలను అభినందించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చురుకుదనాన్ని, పోటీ భావనను, పుస్తకాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయండి

## ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) ను రద్దు చేయాలని కోరుతూ మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, మైదుకూరు ప్రాంతీయ నాయకులు ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి మెమొరాండం సమర్పించారు.. టెట్ అనేది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అసంబద్ధమైన చర్యగా వారు తెలిపారు. 25 మరియు 30 సంవత్సరాల వయస్సు గల సీనియర్ ఉపాద్యాయులను టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. 50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం తలకు మించిన భారంలా తయారైందని ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల హక్కులు కాపాడే ఉపాధ్యాయ ఐక్య సంఘాలు ఇన్ సర్వీస్ టీచర్స్ తరపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని కోరారు. విద్యా హక్కుచట్టం- 2009 ని సవరించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పుడు జరుగుతున్న మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు విద్యార్థులకు తలకు మించిన భారంలా తయారైందని , 8నుండి 14పేజీలు గల ప్రశ్నాపత్రాలు ఇవ్వడం దారుణమని



తెలిపారు. సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులతో ప్రశ్నా పత్రాలు తయారు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు %%. వెంకటసుబ్బయ్య, గోశెట్టి రామ్మోహన్ ,చంద్రశేఖర్ ,రమణయ్య, కిరణ్ కుమార్, ఈశ్వరయ్య, విజయుడు, నారాయణ ప్రసాద్, నాగరాజ కుమార్, విజయ నరసింహ రాజు, సుబ్బారాయుడు, రామతీర్థ ప్రసాద్ , రవీంద్ర బాబు, భాస్కర్, చాపాడు మండల నాయకులు సుబ్బారాయుడు, నందగోపాల్, కృష్ణయ్య, దువ్వూరు మండల నాయకులు ఈశ్వరయ్య, భాష, శంకర ఓబులరెడ్డి ,ఖాజీపేట పి.ఓబన్న, రాజుపాలెం వీరబాబు మరియు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం

## టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవి టిడిపిలో పలు కుటుంబాలు చేరిక

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా కృషి చేద్దామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. ఆదివారం గండి రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం టిడిపిపై అభిమానం ఉండి, పార్టీకి దురమైన పాత టిడిపి నాయకులతో పాటు వేంపల్లెలోని ఆయా ప్రాంతాలకు చెందిన యువకులు, పలు కుటుంబాలు పార్టీ కండువా ధరించారు. వీరిని ఇంఛార్జి బిటెక్ రవి సాదరాభిమానంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ముప్పై ఏళ్ల నుంచి



జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు ఏక పక్షాన ఏకగ్రీవంగా ఎన్నికై వస్తున్నారని, దీనికి తమ పార్టీకి ప్రధాన లోటుగా కన్పిస్తోందన్నారు. ఎమ్మెల్యేగా మెజార్టీతో గెలవాలంటే, స్థానిక సంస్థల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిస్తే, వీరు ప్రజలతో మమేకమై వీరి సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ఉంటుందన్నారు. దీంట్లో భాగంగా టిడిపి అభిమానంతో పార్టీకి దురమై ఉన్న పాత నాయకులు తిప్పారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శివారెడ్డి, బాబు, సాదక్, అలాగే ఫక్కీర్ పల్లి, కాలేజీ రోడ్డుకు చెందిన దాదాపు 20 కుటుంబాలు తమ పార్టీలోకి చేరినట్లు వెల్లడించారు. పాత, కొత్త నాయకులు, కార్యకర్తల కలయికతో మెళవింపు చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి, వేంపల్లె మండల వ్యాప్తంగా అన్ని మెజార్టీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ షబ్బీర్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, కార్యదర్శి తక్కెల షరీఫ్, నాయకులు భాస్కర్ రెడ్డి, ఫయాజ్, యాసిన్, ఇలియాస్, దొంతు సుబ్బారావు, రాజన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల పట్ల చిత్తశుద్ధి కలిగిన కూటమి ప్రభుత్వం

## సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉందని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి వేంపల్లె మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా తెలిపారు. వేంపల్లె మండల ప్రభుత్వ ఖాజీగా నియామకమైన స్థానిక జామీయ మసీదు ఇమామ్ అబ్దుల్ రహమాన్ ని, టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి, నాయకులు రామమునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి లను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి, 2025-26 ఆర్థిక బడ్జెట్ లో రూ. 90 కోట్లు విడుదల చేసిందని, ఇమామ్, మౌజన్ లకు గౌరవవేతనం చెల్లించేందుకు ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఏపి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వేంపల్లె మండల ప్రభుత్వ ఖాజీగా నియామకం పట్ల, అందుకు కృషి చేసిన పార్టీ ఇంచార్జి బిటెక్ రవి, మైనారిటీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ షబ్బీర్, కన్వీనర్ రామమునిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు తాడిగొట్లలో సచివాలయాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే పుత్తా



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని తాడిగొట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని నేడు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే బీజేపీ, జనసేన నాయకులు హాజరుకావాలని అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని నాగిరెడ్డిపల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# మహాప్రభో సీసీ కెమెరాలు ఏమయ్యాయి?

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు ప్రధాన రహదారిపై గతంలో పనిచేసిన ఓ ఎస్ ఐ. ఆధ్వర్యంలో రహదారిపై ఉన్న ప్రతి దుకాణదారుని దగ్గర వసూలు చేసిన డబ్బుతో సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగింది. కానీ కాల క్రమేణ సాంకేతిక లోపంతో పనిచేయక పోవటంతో వాటిని అలాగే వదిలేశారు. ఈ క్రమంలో స్టేషన్ కు బదిలీపై వచ్చిన ఎస్సై గాలి. మధుసూదన్ రెడ్డి సీసీ కెమెరాకు సంబంధించిన సాంకేతిక లోపాల్ని సరి చేయకుండా పూర్తిగా కెమెరాలను తొలగించి వాటిని ఎక్కడ ఉంచాడో తెలియని పరిస్థితుల్లో ప్రజలు డోలాయమానంలో ఉన్నారు... జిల్లాకు వచ్చిన ప్రతి ఎస్. పి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని ప్రతి సందర్భంలో చెప్పటం గమనార్హం... కానీ ఉన్న కెమెరాలను ఊడ దీసుకుని వెళ్ళటం విచిత్రం..... ఇప్పటికైనా కెమెరాలను సరి చేయాలని ప్రజల ఆకాంక్ష.

# ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు సారూ..?

## నడకకే కష్టం... వాహన రాకపోకలకు నరకం



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిలువెత్తు సాక్ష్యం, నగరంలోని చలమారెడ్డి పల్లి ప్రధాన రోడ్డు. నిత్యం బండి కనుమ ఆవలి వైపు ఉన్న పలు గ్రామాల ప్రజలు, ప్రైవేటు పాఠశాలలకు పిల్లలు బడి బస్సులో, ఆటోలలో నగరానికి రాకపోకలు తప్పనిసరి. బండి కనుమ దిగువ నుండి బైపాస్ వరకు మధ్యలో కాస్త సీసీ రోడ్డు తప్పితే, తారురోడ్డు పూర్తిగా తొలగి, మట్టి రోడ్డును తలపిస్తుంది. గుంతలమయంగా మారడంతో రాకపోకలకు అసౌకర్యంగా మారింది. ప్రభుత్వాలు మారినా రోడ్డు మాత్రం ఏర్పాటు కాకపోవడంతో ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో అన్నట్లు స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఏడేండ్లు పైబడి రోడ్డు ఏర్పాటు కాక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, వర్షాలు కురిస్తే బురద మయంగా మారడంతో ఎటు వెళ్లాలో ఆలోచించే పరిస్థితి తప్పదని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపై గుంతలను మట్టితో చదును చేసుకొనే పరిస్థితి స్థానికులకు తప్పులేదని, అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎత్తి చూపుతున్నారు. ఆటోలు, సాంకేతిక లోపాలు ఏర్పడి, అప్పులు చేసుకుని రిపేర్లు చేయించుకోవాల్సి వస్తుందని ఆటో డ్రైవర్లు ఆవేదనలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అసౌకర్యంగా మారిన రోడ్డును సౌకర్యంగా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## యూసిఐఎల్‌లో భద్రతా వార్షిక వారోత్సవాలు



**వేముల, మేజర్‌న్యూస్:** యుసీఐఎల్ తుమ్మలపల్లె ద్వితీయ వార్షిక భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నెల్లూరు రీసన్ గనుల భద్రత పర్యవేక్షణ అధికారి కిషోర్ కుమార్, యు సి ఎల్ డైరెక్టర్ టెక్నికల్ మనోజ్ కుమార్ ఎస్ఎంఎస్ఐఎల్ డైరెక్టర్, కే,ఆర్ రావు , మరియు యు సి ఐఎల్ఐఎస్ఓ హెడ్ డాక్టర్ కేకే రావు ,జనరల్ మేనేజర్ మిల్ సుమన్ సర్కార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సేఫ్టీ పథకం ఎగురవేసి భద్రత ప్రతిజ్ఞ చేయించారు,తర్వాత జ్యోతిప్రజ్వలన చేసి గనుల లో పాటించవలసిన భద్రత నియమాలను వివరించి ఇక్కడ అమలు పరచాలని తెలియజేశారు,భూగర్భ గని నుంచి బయటికి వచ్చే ఖనిజం కంటే సురక్షితంగా బయటికి వచ్చే కార్మికుడు ముఖ్యమని,వివిధ మోడల్స్,సేఫ్టీ డ్రామా,సేఫ్టీ సాంగ్స్,ఫస్ట్ ఎయిడ్‌లో విజేతలకు బహుమతులు పని ప్రదేశాలని పరిశీలించి వివిధ రకాల విభాగాల లో విజేతలకు జ్ఞాపకాల నీ అందచేశారు,ఈ కార్యక్రమం మైన్స్ ఏజెంట్ కిషోర్ కుమార్ భగత్ గారు,మైన్స్ మేనేజర్ బాధవత్ శ్రీను,సేఫ్టీ ఆఫీసర్ మోహన్ రెడ్డి నిర్వహించారు. వార్షికోత్సవం ప్రతి ఇయర్ ఘనంగా నిర్వహిస్తామని భద్రతే దేయంగా పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పికె నాయక్, కోటేశ్వరరావు,విజయ్ కుమార్,గౌతం కొల్లూరు, వాసుదేవ రెడ్డి,ఎస్ ఎం.స్.జనరల్ మేనేజర్ జిఎస్.రావు, యుసిఐల్,ఎస్ఎంస్ అధికారులు, పాల్గొన్నారు

## హరిహరపుత్రుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

### అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ శుభ పరిణామం

### గురు స్వామి కెవి రమణారెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** వెల్లటూరులోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం నాడు అయ్యప్ప స్వాములకు ఇరగన్ రెడ్డి పెద్ద ఎల్లారెడ్డి సుబ్బనరసమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ ఏర్పాటు చేయటం గమనార్హం... పెద్ద ఎల్లారెడ్డి కుటుంబ ం సమేతంగా స్వామివారికి పూజలు నిర్వహించి దీవెనలు అందుకోవటం విశేషం ఈ సందర్భంగా గురుస్వామి కె.వి.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాల ధరించినటువంటి అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అని ఈరోజు అన్నదాన వితరణ చేసిన పెద్ద ఎల్లారెడ్డి కుటుంబానికి అయ్యప్పస్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

### ఎస్టీయూఏపీ అధ్యక్షునికి ఘన సన్మానం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం కృషి చేసే వ్యక్తి ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి అని వేంపల్లె ప్రాంతీయ కన్వీనర్ ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విశిష్ట సేవలు అందిస్తూ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తనదైన శైలితో గుర్తింపు పొందారన్నారు. అలాగే సంఘం పటిష్ట నిర్మాణానికి, రాష్ట్ర నాయకత్వ సూచనలు, సలహాలతో సమస్యల సాధనకు కృషి చేస్తానని నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి వెల్లడించారు. అలాగే జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూఏపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రొద్దుటూరు రామేశ్వరం ముక్తికి మార్గం

### శ్రీరాముడు ప్రతిష్ఠించిన సైకత లింగం

### నేడు తిరునాళ్ళ మహోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచి దర్శించిన ప్రతి ఒక్కరికి పాపాలను హరించి ముక్తిని ప్రసాదించే మహి మాన్విత క్షేత్రం ప్రొద్దుటూరులోని ముక్తి రామేశ్వరం అని, ప్రతి ఒక్క మానవుడు తన జీవిత కాలంలో ఒక్కసారైనా తప్పనిసరిగా దర్శించి తీరాల్సిన క్షేత్రం ఈ ముక్తి రామేశ్వరం అని పెద్దలు చెబుతుంటారు. ఇక్కడ వున్న శివలింగాన్ని సాక్షాత్తు ద్వాపర యుగంలో శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ఠించాడని లోకోక్తి. ప్రొద్దుటూరు ప్రజలు, పురాణాల నుండి ప్రాచు ర్యంలో వున్న కథనం ప్రకారం.... ద్వాపర యుగంలో శ్రీరామ చంద్రుల వారు రావణాసురున్ని సంహరించి సీతాదేవిని తీసుకొని అయోధ్యకు బయలుదేరుతున్న సమయంలో ప్రొద్దుటూరులో కొద్ది సేపు బస చేశారని, ఆ సమయంలో సద్బ్రాహ్మ ణుడైన రావణాసురున్ని, శివభక్తుడిని చంపాననే బాధ ఆయనను కలచి వేయడంతో మునివర్యులను వేద పండితులను కలిసి తనకు మనశ్శాంతి దక్కాలంటే, బ్రహ్మణ హత్యా దోషం తొలగిపోవాలంటే చేయాల్సిన కార్యాలు గురించి తెలియజేయాలని కోరగా.. రావణుడు పరమ శివభక్తుడు కావడంతో కైలాసం నుండి శివలిం గాన్ని తీసుకొని వచ్చి ప్రతిష్ఠించాలని ఆదేశించగా ఆయనను హనుమకు తెల్లవారుజాము లోపు శివలింగాన్ని తీసుకురమ్మని కోరాడని, కాగా మార్గమధ్యంలో జరిగిన ఆలస్యం వలన సమయానికి చేరుకోలేక పోవడంతో శ్రీరాముడు ప్రొద్దుటూరు లోని పరమ పావన నది పినాకినీ (పెన్నా) నది సమీపంలోని ఇసుకతో సైకత





లింగాన్ని చేసి ప్రతిష్ఠించాడని పెద్దలు చెబుతుంటారు. శ్రీరామ చంద్రుల వారు ప్రతిష్టించిన శివ లింగం కావడంతో ఈ లింగానికి రామలింగేశ్వర స్వామి అని, రాముడు, శివుని పేర్లు కలుపుకొని ఈ క్షేత్రానికి రామేశ్వరం అని, శ్రీరామ చంద్రుడు, సీతా,లక్ష్మణ, హనుమ సమేతంగా నడియాడిన నేల కావ డంతో ఈ క్షేత్రాన్ని పరమ పావన క్షేత్రంగా అభివర్ణిస్తారు. శ్రీరామచంద్ర మూర్తిచే ప్రతిష్ఠించబడిన ఈ సైకత లింగాన్ని దర్శిస్తే సకల పాపాలు తొలిగి ముక్తి లభిస్తుందని పురాణాల ద్వారా, పెద్దల ద్వారా తెలుస్తోంది. రామలింగేశ్వరాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక, మాఘ మాసాలలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించడంతో తలనీలాలు సమర్పించు కుంటుం టారు. ప్రత్యేక్యంగా స్వామి వారికి తిరుణాళలు కూడా నిర్వహించడం విశేషం. అంతేకాక ప్రతి సోమవారం కూడా స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తారు.

### కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

కాగా ప్రొద్దుటూరులోని ముక్తి రామే శ్వరాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో స్వామి వారికి కార్తీక మాసంలో నాలుగు సోమవారాల పాటూ స్వామి వారికి ప్రత్యేక జల, క్షీర, పంచామృ తాభిషేకాలు, రుద్రా భిషేకం, బిల్వాభిషేకం, మారేడు దళాలతో ప్రత్యేక పూజలు, పూల అలంకారాలు తదితర పూజలను నిర్వ హిస్తారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో స్వామి వారి భక్తాదులతో పాటూ పట్టణం, పరిసర ప్రాంతా లలోని ప్రజలు కూడా పాల్గొంటారు. ఇంతటి మహిమలు కలిగిన ఈ ప్రొద్దుటూరులోని రామ లింగేశ్వ రాలయాన్ని ప్రతి ఒక్కరు కనీసం ఒక్కసారైనా దర్శించి తీరాల్సిందే.

## గుండాలయ్య కోనలో యాదవుల వనభోజనం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబెల్లి కొత్తపల్లె గ్రామం సమీపంలో ఉన్న గుండాలయ్య కోనలో ఆదివారం యాదవ కులస్తులంతా కలిసి వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు ముందుగా యాదవులంతా కలిసి గుండాలయ్య కోనలో గుండాలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు మాట్లాడుతూ సు మార్ 50 కుటుంబాల యాదవల బంధువులు అందరూ ఒకే చోట చేరి ఇలా వనభోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు ఏడాదికి ఒక్కసారైనా ప్రతి ఒక్కరూ తమ కులస్తులతోనూ బంధువులతోనూ ఇలా వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవచ్చు అన్నారు అంతేగాక మన పిల్లలకు ఎవరు బంధువులు అని పరిచయాలు చేయవచ్చు అన్నారు అందువల్ల అన్ని సంఘాల వారు ఏడాదిలో ఒక్కసారైనా వనభోజనాలు వెళ్లాలన్నారు.

## ఘనంగా పద్మభూషణ్ బి.ఎన్. రెడ్డి జయంతి వేడుకలు


### ఏఆర్ఎస్ఆర్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత తొలి దక్షిణ భారతీయులు, పద్మభూషణ్ పుష్కార గ్రహీత డాక్టర్ బి.యన్.రెడ్డి (బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి)126 వ జయంతి వేడుకలను అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులో డాక్టర్ బి.ఎన్.రెడ్డి 126వ జయంతిని పురస్కరించుకుని అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బి.యన్.రెడ్డి 1908వ సంవత్సరం నవంబర్ 16 వ తేదీన వైయస్సార్ కడప జిల్లా పులివెందుల తాలూకా కొత్తపల్లి గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారన్నారు. తన తండ్రి వ్యాపారం చేస్తూ మద్రాసులో ఉండగా మద్రాసులో పెరిగిన బి.ఎన్.రెడ్డి చదువుకునే రోజుల్లోనే నాటకాలలో వేషాలు వేసే వారు.వరవిక్రయం నాటకంలో ఆయన ప్రతిభను ప్రత్యక్షంగా చూసిన మహాత్మా గాంధీ ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు. కలకత్తా వెళ్లి శాంతినికేతన్ లో కొంత కాలం గడిపారు.అక్కడ అయన లలిత కళల పట్ల విశేషంగా ఆకర్షితులయ్యారని తెలిపారు. బెంగాలీలో సీత అనే సినిమా చూశాక సినిమాలు తీయాలని తనకు కోరిక కలిగిందని బి.యన్.రెడ్డి చెప్తుండేవాడు అని అన్నారు. ఆయన మొదటి నుండి చివరి వరకు విలువల పట్ల తనకున్న నిబద్ధతను వీడలేదు. బి.ఎన్.రెడ్డి సినీ పరిశ్రమలో నిర్మాతగా ఎన్నో సినిమాలు తీసి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన 1941 లో తీసిన దేవత సినిమా దక్షిణ భారతదేశ మంతటా సంచలం సృష్టించింది. ఇలా ఎన్నో సినిమాలు తీశారన్నారు. దాదా ఫాల్కే అవార్డు పొందిన దక్షిణ భారతదేశంలో మొదటి వ్యక్తి బియన్ రెడ్డిఅని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అలాంటి మహానుభావుని జయంతిని మనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , బండి మల్లేశ్వర్ రెడ్డి , బుసా రమణారెడ్డి,జొన్నవరం యంగమాంబ రెడ్డి , జొన్నవరం పోతుల వీరారెడ్డి , ముడుమాల మల్లేశ్వర రెడ్డి , కోరా శివరామిరెడ్డి, కోరా రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
17 నవంబర్ 2025

# వేమలూరులో నేడు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం




**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం వేమలూరు గ్రామంలోని సీతారామ ఆలయం లో అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి 10 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు నాలుగవ కార్తీక సోమవారం సందర్భంగా గ్రామంలో కొండారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు రామాలయం నుండి అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని మండలంలోని అయ్యప్ప స్వాములు తప్పకుండా ఐదు గంటలకు వేమలూరు రామాలయానికి చేరుకుని స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు అయ్యప్ప స్వాములకు తెల్లగడ్డ, ఎర్రగడ్డ లేకుండా సాద్విక ఆహారం అందించడం జరుగుతుందని అయ్యప్ప స్వామి గ్రామోత్సవానికి విరాళం అందించే దాతలకు గోత్రనామాలతో ముత్తుకూరు శివాలయం పూజారి కృష్ణయ్య శర్మ గారిచే అభిషేక, అర్చన కార్యక్రమాలు ఉంటాయన్నారు వేమలూరు గ్రామానికి చెందిన సీనియర్ అయ్యప్ప స్వామి బాలకృష్ణ, రాజయ్య, శశివర్ధన్ రెడ్డి అయ్యప్ప స్వాములు మండలంలోని అయ్యప్ప స్వాములను గ్రామోత్సవానికి ఆహ్వానించారు.

# పోరుమామిళ్ల సీఐగా హేమ సుందర్ రావు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో పలువురు సిఐ లను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ క్రమంలో భాగంగా రైల్వే కోడూరులో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న హేమ సుందర్ రావును పోరుమామిళ్ళకు బదిలీ చేశారు. ప్రస్తుతం పోరుమామిళ్లలో పనిచేస్తున్న డి. శ్రీనివాసులు ను రైల్వే కోడూరు కు బదిలీ చేశారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన బూసిగళ్ల గోపాల్ అనారోగ్యంతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు మూలే సుధీర్ రెడ్డి ఇంటికి వెళ్లి నివాళు లర్పించి వారి కుటుంబానికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎర్రగుంట్ల మండల ఉపాధ్యక్షుడు మల్లు మోహన్ రెడ్డి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వేంపల్లి రోడ్డు లో ఉన్న వారి ఇంటికి వెళ్లి ఆయన నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పుస్తక పఠనంతో మేధో సంపత్తి

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కే. హరికృష్ణ మాట్లాడుతూ రాజుల కాలం, బ్రిటిష్ పాలనా కాలంలో గ్రంథాలయాలు ప్రజలకు అందుబాటులో లేకపోయాయని, వాటిని సామాన్య ప్రజలకు చేరవేయాలన్న లక్ష్యంతో గాడిచర్ల సర్వోత్తమరావు, ఎస్.ఆర్. రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం తదితరులు చేసిన కృషి ఫలితంగా నేడు ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు వెలిశాయని పేర్కొన్నారు. వారి జీవిత చరిత్రను పాఠకులకు వివరించారు. కార్యక్రమంలో పాఠకులు జి.మల్లారెడ్డి, పి. వెంకటరవి పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం గ్రంథాలయ ఉద్యమకారులు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ రంగనాథన్, గాడిచర్ల హరి సర్వోత్తమ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆంధ్రరాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ బాల కథా రచయిత డికె చదువుల బాబు మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయాల స్థాపనకు దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో కృషి చేశారని, వారి కృషి లేని పక్షంలో అవగాహన లేని నిరక్షరాస్యులుగా ఉండేవారమని వివరించారు. అలాగే రంగనాథన్ పుస్తకాలను సబ్జెక్టు వైస్ గా ఎలా అమర్చాలని గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల పైన ఎంతో కృషిచేసి గ్రంథాలయ పాటకులకు అవసరమైన ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ రూపొందించారని గుర్తు చేశారు. ఫైవ్ లాస్ లైబ్రరీ సైన్స్ ముఖ్య ఉద్దేశాలను అంటే ప్రతి చదవరికి ఒక పుస్తకం అందుబాటులో ఉంచాలని చదువరి సమయాన్ని వృధా చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పర్యావరణ మిత్ర రచయిత రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఇన్ టాక్ లైఫ్ మెంబర్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి విద్యార్థులకు చక్కటి పాట చేత విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులకు జానపద గేయ రూపంలో పాడి విద్యార్థులను ప్రోత్సహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పురస్కార గ్రహీత సేవా తత్పరులు గ్రంథాలయ హితులు ఆర్టీపిపి డిఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాము చదువుకునే సమయంలో తమకు పుస్తకాలు గ్రంథాలయాలు సరిగా అందుబాటులో లేవని కానీ మీకు ఐదవ తరగతి నుండే గ్రంథాలయాలు అంటే ఏమిటి పుస్తకాలు అంటే ఏమిటి అనే విషయం మీకు తెలుసు కాబట్టి మీరు మీ యొక్క విరామ సమయంలో సమయాల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అభ్యసించాలని కోరారు. గ్రంథాలయ పాఠకులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 30న ప్రొద్దుటూరులో ఖేలో ఇండియా అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ కడప జిల్లా ఆధ్వర్యంలో నవంబర్ నెల 30 ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ ఆట స్థలంలో ఖేలో ఇండియా అస్మిత లీగ్ జిల్లాస్థాయి అండర్ 14 %ఊ% 16 బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి వై అహ్మర్ భాషా, ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ తెలిపారు. అండర్ 14 విభాగంలో బాలికలకు (21/12/2011 - 20/12/2013) మధ్య తేదీలలో పుట్టిన వారికి ట్రియాథ్లోన్ (ఏ) 60 మీ, లాంగ్ జంప్, హై జంప్, ట్రియాథ్లోన్ (బి) 60 మీ, లాంగ్ జంప్, బ్యాక్ త్రో, ట్రియాథ్లోన్ (సి) 60 మీ, లాంగ్ జంప్, 600 మీ, కిడ్స్ జావెలిన్ అండర్ 16 విభాగంలో బాలికలకు (21/12/2009 - 20/12/2011) మధ్య తేదీలలో పుట్టిన వారికి 60 మీ, 600 మీ, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో, డిస్కస్‌త్రో క్రీడలలో పందెములు నిర్వహించబడునని వివరించారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చని, ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా శిక్షణ కేంద్రాలు, జాతీయ అథ్లెటిక్ శిక్షణ శిబిరాలకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఇందులో 12 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనాలని, వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందని సూచించారు. క్రీడాకారులు ఖేలో ఇండియా అస్మిత వెబ్సైట్ నందు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది **%https://sfw.kheloindia.gov.in %** విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. వివరాలకు అహ్మర్ భాష, కార్యదర్శి, 9949686586, 8019880995 సంప్రదించాలని సూచించారు.

# రాను బొంబాయికి రాను

## శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు





**కడప రిమ్స్ మేజర్‌న్యూస్** కడప: ఆహ్లాదకరమైన వాతావరణంలో, చల్లని గాలులు వీచే పాలకొండల అడవి ఒడిలో ఉన్న కడప శిల్పారామం సాంస్కృతిక కళావేదికపై ఆదివారం సాయంత్రం అద్భుతమైన సాంస్కృతిక వేడుకలు నిర్వహించబడ్డాయి. పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన అఖిల్ డాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో సందర్శకులను మంత్రముగ్దులను చేశారు. రామ్మా చిలకమ్మా రామ్మా చిలకమ్మా, రాను బొంబాయికి రాను, గొబ్బియాలో గొబ్బియాలో వంటి పాటలకు ఆకట్టుకునే విన్యాసాలతో కళాకారులు వేదికను కట్టిపడేశారు. ప్రేక్షకుల ఘన చప్పట్లతో కళాకారులు మరింత ఉత్సాహంతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి శ్రీ ఎస్. కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు. కుటుంబాలతో వచ్చిన సందర్శకులకు ఈ వేడుకలు ఆనందంతో నింపిన వినోదాన్ని పంచాయి.

# మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మహిళల పట్ల భద్రత కలిగి ఉండాలని కలసపాడు ఎస్సైఎల్ తిమోతి తెలిపారు మండలంలోని ఆదివారం పిడుగు పల్లె గ్రామంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి మహిళలకు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఏ చిన్న సమస్య వచ్చినా శక్తియాపు, %ఘుఅశ్రీ% 112 ఉపయోగించి వాటి సేవలద్వారా సమస్యను పరిష్కరిస్తామని పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని పై విషయాలపై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. శక్తి యాప్ ద్వారా మేమే అతి తక్కువ సమయంలో వాళ్ళ సమస్యను వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరిష్కరిస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు. అమ్మాయిలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని వాటిలో మోసపూరిత మెసేజ్లు నమ్మి మోసపోవద్దన్నారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అంతేకాకుండా ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలో వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియ చేయడం జరిగింది. ఇకమీదట ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలో వారానికి రెండు రోజులు మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎటువంటి సంఘటనలు జరిగిన కలసపాడు పోలీసులకు తెలపాలని ఎస్సై తిమోతి తెలిపారు.




## రామలింగేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన మహోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్టితమైన శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి కార్తీక మహోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష బిల్వార్చన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన బిల్వ పత్రాలతో స్వామి వారిని పూజించారు. ఈ కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు అన్నప్రసాద సేవను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నిర్వహించారు.

## ఎర్రబల్లి కొత్తపల్లిలో వైభవంగా అయ్యప్ప స్వామి మండల పూజ



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలో ఎర్రవల్లి కొత్తపల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు అరటి మొద్దులతో మండపాలు ఏర్పాటు చేసి రకరకాల పూలతో అలంకరించి మండపంలో అయ్యప్ప స్వామి గణపతి కుమార స్వాముల చిత్రపటాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా గురుస్వామి వెంకట్రాంరెడ్డి టైలర్ శివారెడ్డిలతోపాటు గ్రామంలోని 18వ పడి స్వాములు సుబ్బరాయుడు కృష్ణమూర్తి గ్రామంలోని గురుస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం కుంకుమ చందనం పసుపు అభిషేకాలు నిర్వహించారు మండల పూజ మహోత్సవంలో వేలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొని స్వామి శరణం అయ్యప్ప అంటూ నినాదాలు చేశారు అలాగే అయ్యప్ప స్వామి భజన పాటలతో భక్తి గీతాలతో కొత్తపల్లి గ్రామం అంతా మారుమోగిపోయింది ప్రతి ఏడాది కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. 40,000 పలికిన లడ్డు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమంలో వేలంపాట నిర్వహించారు వేలంపాటలో గ్రామానికి చెందిన మల్లికార్జున స్వామి దంపతులు 40 వేలకు దక్కించుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## జ్యోతి మహోత్సవానికి సిద్ధమైన పసిడిపురి

### విద్యుద్దీపాలంకరణతో వెలిగిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ వ్యాప్తంగా తొగటవీర క్షత్రియుల కుల దైవం చౌడేశ్వరి అమ్మవారికి జ్యోతి మహోత్సవం నిర్వహించే విషయం విధితమే. ఈ నేపథ్యంలో నేడు కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆదివారం రాత్రి నుండి పట్టణంలోని రామేశ్వరం, శ్రీరామనగర్, హనుమాన్ నగర్, వినాయక నగర్, దేవాంగపేట, మేదరవీధి, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, చౌడేశ్వరి నగర్ తదితర ప్రాంతాల్లో వున్న అమ్మవారి ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లు, చలవపందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు ఈ జ్యోతి మహోత్సవం సాగనుంది. కాగా ఆదివారం చౌడేశ్వరి అమ్మవారికి బిందె సేవ నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం రామేశ్వరం లోని రామలింగేశ్వర చౌడేశ్వరి అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు.

## మున్సిపల్ అధికారులపై వచ్చింది నిబంధనల ఉల్లంఘన నోటీసులే

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ అధికారులపై వచ్చింది నిబంధనల ఉల్లంఘన నోటీసులే అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పనిచేసే దాదాపు 43 మంది అధికారులకు వచ్చిన నోటీసులు వారు అవినీతి చేశారని కాదని, కేవలం వారు నిబంధనలు ఉల్లంఘించినందుకే అని వివరించారు. దీనిపై వారు 15 రోజులలో ఉన్నతాధికారులకు వివరణ ఇస్తారని, ఆ తర్వాత కూడా ఉన్నతాధికారులు సంతృప్తి చెందని తరుణంలో విచారణ జరుగుతుందని, వారు తప్పు చేశారని తేలితే కేవలం వారికి 1 లేదా 2 ఇంక్రిమెంట్లు మాత్రమే తొలగిస్తారని, ఆ తర్వాత వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని వివరించారు. ఒకవేళ తమ పాలనలో అవినీతి జరిగి వుంటే 1180 పనులపై ఎమ్మెల్యే విజిలెన్స్ విచారణ చేయించిన తర్వాత కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. తాను రాజన్న క్యాంటీన్ పేరిట పేదలకు అన్నదానం చేసేందుకు నెలకు 10000 రూపాయల బాడుగతో లీజుకు తీసుకుంటే తప్పని చెపుతున్న టిడిపి వారు టిడిపి కార్యాలయాలకు 1 రూపాయకే విలువైన స్థలాన్ని 99 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం సబబేనా అని ప్రశ్నించారు. 100 కోట్లు కాదు 100 పైసల అవినీతి కూడా ప్రొద్దుటూరు మున్సిపల్ అధికారులు చేయలేదని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నూటికి నూరు శాతం నిబంధనలు పాటిస్తే ఎక్కడా ఇంటి నిర్మాణం పూర్తి కాదన్నారు. పలు రకాల రోడ్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు మున్సిపల్ అధికారులు ఉన్నతాధికారులను సంప్రదించకపోవడమే వారి నిబంధనల ఉల్లంఘన అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వరద అవినీతి తాను 100 సార్లు నిరూపించానని, వారి ప్రక్కన నిత్యం వుండే ఇ.వి. సుధాకర్ రెడ్డి విషయంలో వారు చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఇక టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి 1o1 వ్యాపారమని ఎందరో ఆర్యవైశ్యుల ద్వారా అప్పులు తీసుకుని దాదాపు 20 సంవత్సరాల నుండి ఇబ్బంది పెట్టడం వాస్తవం కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.




## తప్పుడు మాటలు, ఆలోచనలు మానుకొని చిత్తశుద్ధితో నిజాయితీగా బీటెక్ రవి రాజకీయాలు చేయాలి

**పులివెందుల మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తప్పుడు మాటలు తప్పుడు ఆలోచనలు మానుకొని చిత్తశుద్ధితో నిజాయితీగా రాజకీయాలు చేయాలని సింహాద్రి పురం మండలం ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం భాకరాపురంలోని వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో వైఎస్ ఆర్సిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వు ఎన్ని దొంగ జపాలు చేసిన రైతులు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు ఈ విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కంటే ముందుగా నువ్వు కలెక్టర్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లే లేకపోయావో చెప్పాలన్నారు. 15 రోజులు అవుతున్న అధికారుల నుంచి స్పందన రాకపోవడంతో రైతులతో కలిసి ధర్నా నిర్వహించి సమస్య పరిష్కరిస్తే అవినాష్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందని భయంతో పోలీసులతో అర్ధరాత్రి నోటీసులు ఇప్పించే కార్యక్రమాన్ని అడ్డుకున్నామన్నారు. అయినా రైతుల పట్ల చిత్తశుద్ధితో వైఎస్ అవినాష్ రెడ్డి శాంతియుతంగా పోలీస్ స్టేషన్ దగ్గరకు వెళ్లి అధికారులతో మాట్లాడి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. డబ్బులు రికవరీ చేయించి ఇప్పించాల్సిన నష్ట పరిహారం కూడా సొంత నిధులు ఇస్తున్నట్లు బిల్డప్పులు ఇస్తూ రైతుల సమస్యలు కూడా రాజకీయంగా పబ్లిసిటీకి వాడుకునే దుర్మార్గపు ఆలోచన నీదని వారు ప్రశ్నించారు. అనంతరం నూర్‌భాషా సంఘం వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు రసూల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రైతులకు 90% సబ్సిడీతో వాటర్ పైప్స్ కోసం దాదాపు 3399 మంది రైతులు పైపుల కోసం డిడి కట్టారు అందులో కేవలం 544 మంది రైతులకు ఎలక్షన్ కోడ్ వలన ప్రజల పైప్స్ కంపెనీ నుండి పైపులు ఇవ్వలేకపోవడం జరిగిందన్నారు. కానీ బీటెక్ రవి చేతకానితనం వల్ల రైతుల పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు న్యాయం చేయలేకపోయింది నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబం విమర్శించే నైతిక విలువలు గాని హక్కులు గాని బీటెక్ రవి కానీ టిడిపికి వారికి లేవన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా హెక్టారుకు 20 వేల రూపాయలతో 670 మంది రైతులకు దాదాపు ఒకటి పాయింట్ నాలుగు కోట్ల రూపాయలు సొంత నిధులు ఇవ్వడం జరిగింది రైతుల కోసం ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు సొంత నిధులు ఇచ్చిన ఘనత కూడా వైస్ కుటుంబానిది అన్నారు. రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం శనిగ విత్తనాలు అరకొర యూరియా ఏవి కూటమి ప్రభుత్వంలో సక్రమంగా అందడం లేదన్నారు పులివెందులలో పేదలకు పంపిణీ చేయాల్సిన సీఎం దగ్గర నుంచి గ్యాంబ్లింగ్ ఇసుక అక్రమ రవాణా మైనింగ్ మాఫియా వరకు ఎక్కడ చూసినా అక్రమంగా ప్రజల సొమ్ము దోచుకుంటున్న బిటెక్ రవి నువ్వు ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదన్నారు. అధికార మదంతో బయట అన్ని రకాల దొంగతనాలు చేసి నువ్వు జెడ్పీ ఎన్నికల్లో పలురకాల ఆగడాలతో ప్రజల ఓట్లు దొంగలించి గెలిచామన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతానన్నారు. ఆగిపోయిన అభివృద్ధి పనులకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కుటుంబం నుంచి తీసుకువచ్చిన దాఖలు లేవన్నారు. పులివెందులలో వైద్య కళాశాల ప్రైవేటు కరణ విషయంలో ఒక్క మాట మాట్లాడలేని చేతకాని దద్దమ్మ నువ్వు అవినీతి గురించి మాట్లాడే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా పులివెందుల ప్రాంత అభివృద్ధి గురించి రైతుల గురించి ముసలి కన్నీరు కార్చుకుండా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ హాఫీజ్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం జగనన్న కాలనీల పేరుతో ఇల్లును నిర్మించడం జరిగింది. లబ్ధిదారులతో 35 వేల రూపాయలు డబ్బులు కట్టించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేయకుండా. పబ్బం గడుపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు నిజంగా పేద ప్రజల పైన కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇల్లు నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన వారికి పక్కా గృహాల అందించిన తర్వాత 35 వేల రూపాయలు లబ్ధిదారులతో మాట్లాడి మేము చెల్లిస్తామన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ. మూడు నెలల కిందట జరిగిన జడ్పిటిసి ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా జరపకుండా రౌడీలను గుండాలను పెట్టించి ఎలక్షన్ జరగకుండా ఓటింగ్ వేయకుండా నియంత పాలనలో ఎన్నికలు జరిగినట్లు ఓటింగ్ జరిపిన ఘనత కూటమి ప్రభుత్వం టిడిపి నాయకులు దక్కుతుందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓట్లు వేసి ఉంటే కచ్చితంగా వైఎస్‌ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి గెలిచేవారన్నారు కానీ మీ అధికార అండ దండలతో రౌడీ మూకలను పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసి ఓట్లు వారే వేసుకునే విధంగా ఎన్నికలు జరిపించిన ఘనత కూడా మీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వైఎస్ ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, చిన్న బిజినంచెర్ల బ్రహ్మంరెడ్డి, నల్లపురెడ్డి పల్లె అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డి, అంకాలమ్మ గూడూరు, వైఎస్‌ఆర్సిపి నాయకుడు మహేశ్వర్‌రెడ్డి, నర్సారెడ్డి గంగరాజు, రితన్ వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు



## కడప ఆర్‌టిసి బస్టాండ్‌లో విస్తృత తనిఖీలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:**

శాంతి భద్రత చర్యల్లో భాగంగా కడప ఆర్ టి సి బస్టాండ్ లో ఆదివారం రాత్రి చిన్నచౌక్ పోలీసులు బస్టాండ్ లోని అనుమానితుల ప్రయాణికుల బ్యాగులు, పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తుల కదలికలు, లగేజీలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112కు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని ప్రజలకు చిన్నచౌక్ సి.ఐ ఓబులేసు సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ రవికుమార్, చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
17 నవంబర్ 2025


# రేపు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి క్రాస్ రోడ్డులో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం లో రేపు మంగళవారము స్వామి వారి జన్మదినం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త జెసిబి సుబ్బారెడ్డి తెలిపారు మండలంలోని స్వామి వారి భక్తులందరూ పాల్గొని స్వామివారి యొక్క ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు.

## కారపురెడ్డి వారి వివాహ వేడుకలకు ప్రముఖుల హాజరు





**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం మదిరేపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవిల కుమారుడు వరుణ్ కుమార్ రెడ్డి కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామానికి చెందిన ఏనుగ కత్తి గోపాల్ రెడ్డి కుమార్తె దివ్యరెడ్డి ల వివాహ వేడుకల్లో మాజీ మంత్రి డియల్ రవీంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజులరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులోని దేవాన్స్ కళ్యాణ్ మండపం లో రాత్రి 10 గంటల 30 నిమిషాలకు జరిగిన వివాహ వేడుకలలో ఇద్దరు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి, జడ్పీ చైర్మన్ తో పాటు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, గోపిరెడ్డి బాబు, చింతకుంట వీరారెడ్డి, సంఘన హరినాద్ రెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, గుర్రంపాటి శంకర్ రెడ్డి,ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు, సొసైటీ చైర్మన్ పోలు రామ మోహన్ రెడ్డి , పొద్దుటూరు ఐదో వార్డు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు, టిడిపి నాయకులు ఇతర రాజకీయ పార్టీల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.

## పోలీసుల అదుపులో జూదరులు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని రాజారెడ్డి వీధిలో పోలీస్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం పేకాట ఆడుతున్నారన్న సమాచారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ కు రావడంతో వెంటనే ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి తన సిబ్బందితో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి తొమ్మిది మందిని పట్టుకొని వారి వద్ద నుండి 15500 రూపాయల నగదు తో పాటు వారిని అరెస్ట్ కేసు నమోదు చేసినట్లు చిన్న పెద్దయ్య తెలిపారు.


# హనుమంతుడి దర్శనం సర్వ పాప హరణం

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** శివకేశవులకు అత్యంత ప్రీతిపా త్రుడు హనుమంతుడు. పురా ణాలలో ఆంజనేయుని చరిత్రను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవు తోంది. అతులిత బల సంపన్నుడు, బుద్ధిశాలి నిరంతర రామ భక్తుడు, కొలిచిన వారికి అభయ ప్రధాత, బ్రహ్మచారి ఇలా కొనియాడబడే ఆంజ నేయుడు నేటికీ చిరం జీవిగా ఉన్నారు. పిన్నల నుండి పెద్దల వరకు ఆంజనేయుణ్ణి కొలవని వారు లేరంటే అతిశయోక్తి ఎంత మాత్రం కాదు. మన దేశంలో, ప్రపంచంలో అత్యధిక ఆలయాలు ఆంజనేయస్వామివే కావడం విశేషం. శైవ, వైష్ణవులు ఇరువురు అత్యంత భక్తితో ఆంజనేయున్ని కొలుస్తారు. శివుడు, విష్ణువులు ఇరువురికి అంజనే యుడు ప్రీతికరుడు. ఆయనను అర్చిస్తే శివకేశవులను ఇరువురిని పూజించినట్లే. ఆంజనేయుని స్మరణతో సర్వకార్యాలు సిద్ధిస్తాయి. అనారోగ్య సమస్యలు తొలగి పోతాయి. పీడపిశాచ బాధలు, గ్రహబాధలు ఉండవు. ముఖ్యంగా ఆంజనేయున్ని పూజించే వారికి ‘శనిగ్రహ పీడలు, బాధలు ఉండవు స్వయంగా శనిదేవుడు ఆంజనేయునికి ఈ వరం ఇచ్చారు. వాయుదేవుడు ఆంజనేయున్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటారు. వాయుదేవుని వల్ల జన్మించిన కారణంగా అంజనేయుణ్ణి వాయు పుత్రుడని, శ్రీరామచంద్రుడు హనుమంతుడని, అంజనాదేవి పుత్రుడు కనుక ఆంజనేయుడని కేసరి తనయుడు కావడం వల్ల కేసరి అని పిలుస్తారు. బాల ఆంజనేయుడు తన గురువుగా సూర్యున్ని ఆరాధించి సకల శాస్త్ర , పారంగతుడు అయ్యారు. చిన్నప్పుడు ఆకలిగా ఉన్న సమయంలో తన తల్లిని ఏదైనా తినడానికి ఇవ్వమన గా అంజనాదేవి నీకు కనిపించిన పండును తినమని చెబుతుంది. ఆ సమయం లో తూర్పున ఉదయిస్తున్న సూర్యభగవానుడు బాల ఆంజనేయునికి ఒక పండులా కనిపించారు. దీంతో అమాంతంగా ఆకాశానికి ఎగిరి సూర్యున్ని మింగడానికి ప్రయత్నించగా ఇంద్రుడు తన ‘ వజ్రాయుధం ప్రయోగిస్తాడు. దీంతో బాల ఆంజనేయుడు మూర్ఛ పోతాడు. వెంటనే వాయు దేవుడు బాల ఆంజనేయున్ని తీసుకొని ఒక గుహలోనికి వెళ్లిపోతాడు. దీంతో ముల్లోకాలు గాలిలేక అల్లాడిపోతాయి. అప్పుడు త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులు స్వయంగా వచ్చి ఆంజనేయున్ని దీవించి అనేక వరాలు ఇస్తారు. మహావిష్ణువు గదను ఆయుధంగా ఇస్తాడు. బ్రహ్మదేవుడు చిరంజీవిగా వర్ధిల్లమని ఆశీర్వదించాడు. ఈ విధంగా ఆంజనేయుడు నేటికి చిరంజీవిగా జీవించి ఉన్నారు. మహాశివుని వలె ఆంజనేయుడు కూడా భక్తసులభుడు. ప్రీతితో కొలిచిన వెంటనే పలికి అందరికి అభయహస్తంతో వరాలు ఇచ్చే దేవుడుగా కీర్తింపబడుతున్నాడు. అంజనేయస్వామికి మంగళవారం, శనివారం ప్రీతికరమైన దినం.



## విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవింద్‌రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామానికి చెందిన వైయస్సార్సీపి జిల్లా ప్రచార కమిటీ అడ్వైజర్ మస్తాన్ మరియు మాజీ ఎంపీపీ పోతుగంటి బాలయ్య కుమారుడు రఫీ లు రామలింగేశ్వర స్వామి గుడి 41వ రోజు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి నీ ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్సీ ని పూలమాలల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ వారు ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీఎం బాషా, ఆయన సముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, రాజీవ్ భాష, పార్టీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, బిజివేముల పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, షేక్ మస్తాన్, హుస్సేన్, నారాయణ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గిరి ప్రణీత్ రెడ్డి, ఎంపీటీసీ మహబూబ్ పీరా, రాజారెడ్డి తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మందారం, ఉసిరికాయతో జుట్టు వేగంగా పెరుగుతుంది!

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేటి జీవనశైలి సమస్యల్లో జుట్టు రాలడం చాలా పెద్ద సమస్య. మారుతున్న వాతావరణం మరియు వేగవంతమైన జీవనశైలితో, జుట్టు సంరక్షణలో కొన్నిసార్లు వెనకబడుతున్నాం. మనకు జుట్టు ఎక్కువగా రాలడం ప్రారంభమైనప్పుడు, జుట్టు సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపుతాము. కాబట్టి, మీ తల నుండి వెంట్రుకలన్నీ రాలిపోయే వరకు వేచి ఉండకుండా, వెంటనే జాగ్రత్తలు తీసుకోవడానికి ఇది ఉత్తమ సమయం. అటువంటి ప్రభావవంతమైన నివారణలలో ఒకటి మందారం మరియు ఉసిరి నూనె మిశ్రమం. పురాతన కాలంలో జుట్టు సంరక్షణలో ఈ పదార్థాలు ముఖ్యమైనవి. ఇప్పుడు కూడా, ఈ రెమెడీ... కొబ్బరి నూనెతో ఈ రెండు పదార్థాలను కలిపి ఉపయోగించడం అత్యంత ప్రజాదరణ పొందిన జుట్టు సంరక్షణ ఉత్పత్తి. జుట్టు రాలడానికి ఈ శక్తివంతమైన హెయిర్ ఆయిల్ను ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. మందార మరియు ఉ సిరి నూనె మీరు కాఫీ/టీ ప్రియులా? ఐతే ఇది మీకు సంతోషకరమైన వార్త.! జుట్టు రాలడాన్ని నిరోధించడానికి మందార మరియు ఉసిరికాయ నూనెలో శక్తివంతమైన లాభాలు దాగి ఉన్నాయి. ఈ శక్తివంతమైన కలయిక జుట్టు పెరుగుదలను ఎలా ప్రోత్సహిస్తుందో మరియు ఫోలికల్స్ను ఎలా బలోపేతం చేస్తుందో ఇక్కడ తెలుసుకోండి. కావాల్సినవి: 1 కప్పు ఎండిన మందార పువ్వులు 1 కప్పు తాజా లేదా ఎండిన ఆమ్లా (భారతీయ ఉసిరికాయ) కొబ్బరి నూనె 2 కప్పులు ఈ రోజు ఈ రాశి వారు తమ శత్రువులతో జాగ్రత్తగా ఉ ండాలి తయారీ బాణలిలో కొబ్బరి నూనె పోసి, అది కరిగే వరకు తక్కువ వేడి మీద వేడి చేయండి. ఎండు మందార పువ్వులు, ఉసిరికాయలను కొబ్బరినూనెలో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని మిక్సీ చేస్తూ.. సుమారు 20 నిమిషాలు తక్కువ వేడి చేయండి 20 నిమిషాల తరువాత, పాన్ ను వేడి నుండి తీసివేసి, మిశ్రమాన్ని చల్లబరచండి. చల్లారిన తర్వాత మందార పువ్వులు మరియు ఉసిరియకాయలను వడకట్టి, చల్లార్చి నూనెను శు భ్రమైన బాటిల్ లేదా డబ్బాలో నింపండి. మందార మరియు ఉసిరి నూనె ఇప్పుడు ఉ పయోగించడానికి సిద్ధంగా ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలి? నూనెను మీ తలకు, జుట్టుకు అప్లై చేసి కొన్ని నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేయండి. లోతైన కండిషనింగ్ కోసం కనీసం 30 నిమిషాలు లేదా రాత్రిపూట నూనెను తలకు రాయండి. తరువాత, తేలికపాటి షాంపూతో గోరువెచ్చని నీటితో మీ జుట్టును బాగా కడగాలి. మంచి ఫలితాలను పొందడా నికి వారానికి 2-3 సార్లు ఈ విధానాన్ని



పునరావృతం చేయండి. మందార మరియు ఉసిరి ఆయిల్ ప్రయోజనాలు జుట్టు పెరుగుద లను ప్రేరేపిస్తుంది: మందార, ఉసిరికాయ నూనెలో అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు మూలాలను ప్రేరేపిస్తుంది ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. జుట్టు రాలడాన్ని నివారిస్తుంది: మందార మరియు గూస్ బెర్రీ ఆయిల్లోని సహజ ప్రోటీన్లు హెయిర్ షాఫ్ట్లను బలోపేతం చేస్తాయి, చివర్లు చిట్లడం, చీలిపోవడం తగ్గిస్తా యి. తలకు పోషణ: ఈ నూనెలోని విటమిన్లు, మినరల్స్ స్కాల్కు పోషణను అందిస్తాయి. మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చుండ్రును తగ్గిస్తాయి. జుట్టును మృదువుగా చేస్తుంది: మందార, గూస్బెర్రీ నూనె మీ జుట్టును మృదువుగా, మృదువుగా మరియు నిర్వహించగలిగేలా చేస్తుంది.